కొడిమ్యాల: ఎంపీపీ మేన్నేని స్వర్ణలతకు జ్ఞాపిక అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత, ఎంపీటీసీలు, తదితరులు

పెగడపల్లి: ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానిస్తున్న అధికారులు

రాయికల్: ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానిస్తున్న అధికారులు

ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సత్కారం

పెగడపల్లి, జూలై 3: పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సభ్యులకు బుధవారం మండల పరిషత్ తరపున ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గోలి శోభా-సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, ఎంపీటీసీలు కొత్తపల్లి రవీందర్, మందపల్లి అంజయ్య, తుమ్మల లచ్చయ్య, బొమ్మెన జమున-స్వామి, గుర్రం స్వాతి-తిరుపతిరెడ్డి, చింతల అనసూర్య, కడారి సుప్రియ-తిరుపతి, పూసాల శోభ-తిరుపతి, సింగసాని విజయ లక్ష్మి-స్వామి, కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రహీంను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, సూపరింటెండెంట్ చక్రధర్, ఏఈ శంషేర్‌అలీ, కార్యదర్శులు, నాయకులు మల్లారెడ్డి, రాజేశ్వర్‌రావు, కొమురెల్లి, మోహన్‌రెడ్డి, సత్యం పాల్గొన్నారు.

రాయికల్, జూలై 3: రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులను అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు చిరంజీవి, సంతోష్‌కుమార్, ఎంపీపీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, జూలై 3: గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైస్ ఎంపీపీ ఆవుల సత్తయ్యను కుల సంఘాల, బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు కచ్చు కొమురయ్య, ఐతరవేని మల్లయ్య, వీరస్వామి, కొమల్ల జలందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, జూలై 3: గోదూర్ గ్రామంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి-జగన్‌రావును వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎడపెల్లి వెంకటేశ్వర స్వామి, మాజీ ఎంపీపీ కోటగిరి వెంకట స్వామి, మాజీ సర్పంచ్ కోటగిరి మురళి, నర్సింహస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు బండి గంగారాం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, జూలై 3: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత ఆధ్వర్యంలో జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, ఎంపీటీసీలు, అధికారులు, పాత్రికేయులకు ఆత్మీయ సత్కారం చేశారు. ముఖ్య అతిథిగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత హాజరై మాట్లాడారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవ చేస్తేనే గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. కాగా, పలువురు ఎంపీటీసీలు కంటతడి పెట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, వైస్ ఎంపీపీ ప్రసాద్, ఎంపీటీసీలు చీకట్ల సింధు, గుగులోతు సుజాత, మల్యాల సుజాత, మ్యాక మరియా, జమాల్‌పూరి రాజేశ్వరి, సామల్ల లక్ష్మణ్, ఉట్కూరి మల్లారెడ్డి, డబ్బు జగన్‌మోహన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు నసీరుద్దీన్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తులం బంగారం ఎప్పుడిస్తరు?

కోరుట్ల: లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మెట్‌పల్లి రూరల్, జూలై 3: కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఆరునెలలు దాటినా ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. పెండ్లి చేసుకున్న ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఎప్పుడిస్తరో చెప్పాలని ప్రశ్నించారు.? బుధవారం మెట్‌పల్లి మండలం మేడిపల్లి, సత్తక్కపల్లి, రాజేశ్వర్‌రావుపేట, చెర్లకొండాపూర్, బండలింగాపూర్, విట్టంపేట, మెట్లచిట్టాపూర్ గ్రామాల్లో 29 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ₹29,03,364 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారం చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా తులం బంగారం హామీని అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సర్కారు ప్రతిపక్షాలను వేధించడం మాని అభివృద్ధిపై దృష్టిపెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ పోతుగంటి రాజేందర్, తాజా మాజీ సర్పంచులు పీసు తిరుపతిరెడ్డి, కాట శ్రీధర్, సత్యనారాయణ, ఆకుల రాజరెడ్డి, బద్ధం శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలు

కోరుట్ల, జూలై 3: కాంగ్రెస్ ఏడు నెలల పాలనలో పింఛన్లు అందక వృద్ధులు, కరెంట్ లేక రైతులు అష్టకష్టాలు పడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించి కన్నీళ్లు తుడిచారని కొనియాడారు. సాగుకు 24 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు. కోరుట్ల లోని క్యాంపు ఆఫీసులో 39 మంది లబ్ధిదారులకు ఆయన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సేవ చేయాలనుకుంటే పార్టీలు మారాల్సిన అవసరం లేదని నొక్కి చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలు ఉంటే నేరుగా కలువాలని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్

- ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్
- జిల్లా అధికారులతో సమీక్ష

జగిత్యాల, జూలై 3: అధికారులు, ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ సూచించారు. పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ ఆడిటోరియం హాల్‌లో బుధవారం ఆయన కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకుడు సునీల్‌కుమార్ బాబు, రీసెర్చ్ అధికారి వరప్రసాద్‌తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీలకు అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలు, విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమం గురించి కలెక్టర్ వివరించారు. అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకే అందేలా చూడాలన్నారు. అంతకుముందు జగిత్యాలకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులకు కలెక్టర్ సత్యప్రసాద్ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్‌కుమార్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్‌కుమార్, శ్రీనివాస్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలి

జగిత్యాల, జూన్ 4: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ఆయన బీసీ సంక్షేమ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. పీసీసీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మృతికి సంతాపం తెలిపారు. అనంతరం ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు అలిశెట్టి ఈశ్వరయ్య, కొక్కు గంగాధర్, తిరుపురం రాంచందర్, దీటి వెంకటేశ్, రాపర్తి రవి, కొక్కు ఉదయ్‌కుమార్, హృషికేష్, గంగారెడ్డి, బండి సత్యనారాయణ, గుండేటి కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల మంజూరుకు కృషి

కథలాపూర్: గంభీర్‌పూర్‌లో మహిళా సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎంపీపీ, జడ్పీటీసీ, తదితరులు

- విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- భీమారం, కథలాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

మేడిపల్లి, జూలై 3: మేడిపల్లి, భీమారం మండలాల విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. భీమారం మండలం రంగాపూర్ గ్రామంలో మహిళా సంఘ భవనం, పద్మనాయక కల్యాణ మండపం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, ప్రాథమిక పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాలను బుధవారం ఆయన జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దొనకంటి ఉమాదేవితో కలిసి ప్రారంభించారు. గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచులు, అధికారులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కథలాపూర్, జూలై 3: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. అంబారిపేటలో ఎరువుల గోదాం, గంభీర్‌పూర్‌లో మహిళా సంఘ భవనాన్ని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆయా చోట్ల విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి సాగు నీరందించే కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, సింగిల్‌విండో చైర్మన్ గంగాధర్, రైతులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

CHANGE OF NAME

★KOODALA GEETHA SREE (New Name) W/o. RAM PRASAD RAO KOODALI previously called as BONAGIRI GEETHA (Old Name) D/o. BONAGIRI RAVINDAR R/o. H.No. 3-7-635/2, Vavilalapally, Karimnagar.
NTK-000

CHANGE OF NAME

★RAM PRASAD RAO KOODALI (New Name) S/o. NARAYANA RAO previously called as KOODALI RAM PRASAD (Old Name) R/o. H.No. 3-7-635/2, Vavilalapally, Karimnagar.
NTK-000

CHANGE OF NAME

★PACHUNURI HARIKA (New Name) W/o. PACHUNURI RAJENDER previously called as L SRILATHA (Old Name) D/o. RAYAMALLU R/o. H.No. 10-1-752, Bhagyanagar, Karimnagar.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

జగిత్యాల, జూలై 3: జిల్లాలో గురువారం చేపట్టే విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష అనుబంధ విద్యార్థి సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేశారు. బంద్‌కు పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఆయా సంఘాల నాయకులు అక్రమ్, విజయ్, భార్గవ్, సునీత, పొల్కం శివ, పవన్, దండుగుల అరుణ్, మచ్చ నితీన్, కొండ్ర ప్రణయ్, రోహిత్, నితీశ్, మానస, అజయ్, మధు, సిద్ధార్థ, వేణు, ఇంద్ర, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవతోనే ప్రజాప్రతినిధులకు గుర్తింపు

జగిత్యాల రూరల్, జూలై 3: ప్రజాసేవతోనే ప్రజాప్రతినిధులకు గుర్తింపు వస్తుందని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించగా జడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ, ఐదేళ్లుగా తనకు సహకరించిన ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎంపీటీసీలకు మండల పరిషత్ కార్యాలయంలో సముచిత స్థానం కల్పించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం సభ్యులను శాలువాలతో సన్మానించారు. అలాగే, ఇటీవల మృతిచెందిన మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు గంగారాం గౌడ్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంగళారపు మహేశ్, వైస్ఎంపీపీ రాజేంద్రప్రసాద్, విండో చైర్మన్లు మైపాల్ రెడ్డి, సందీప్ రావు, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రవిబాబు, పర్యవేక్షకుడు గంగాధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

12ఎ) ఇమ్రానుద్దీ కుటుంబసభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ

హోంగార్డు కుటుంబానికి పోలీసుల చేయూత

జగిత్యాల, జూలై 3: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హోంగార్డు ఇమ్రానుద్దీన్ చికిత్స కోసం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది రూ.1.40 లక్షలు సేకరించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్‌కుమార్ చేతుల మీదుగా బుధవారం ఇమ్రానుద్దీన్ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ఇమ్రానుద్దీన్ కుటుంబానికి పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి విధులకు హాజరవుతూ నిత్యం ప్రయాణం చేసే పోలీసు అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వినోద్‌కుమార్, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

రాయికల్, జూలై 3: మండలంలోని కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఉమాదేవి, గుట్ట సత్యనారాయణను బుధవారం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు శాలువాలతో సత్కరించారు. అలాగే, పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, కడకుంట్ల అభయ్‌రాజ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సింగని రాందాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మానస, ఎంపీటీసీ దొంతి నాగరాజు, మాజీ సర్పంచ్ స్వప్న, మాజీ ఎంపీటీసీ ఉడుత రవీందర్, నేతాజీ యూత్ సభ్యులు పంచతి నరేశ్, శేఖర్, కొడిమ్యాల శేఖర్, బొంగు రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సారంగాపూర్, జూలై 3: బీర్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీ, ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు సునీత, మాధవి, మౌనిక, మంజుల, స్వాతి, నరేందర్, రాజిరెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రభాకర్‌ను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సింహమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

జగిత్యాల రూరల్, జూలై 3: మోరపెల్లి గ్రామంలో శ్రీవిద్య స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

కోరుట్ల రూరల్, జూలై 3: పైడిమడుగులోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారంపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షమీమ్ సుల్తానా బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, మంజుల, సుమలత, గంగజల, విజయభారతి, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు అభివృద్ధి చేస్తేనే ప్రజలు ఆదరిస్తారు

ఎంపీపీ దంపతులను గజమాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

కోరుట్ల రూరల్, జూలై 3: ప్రజాప్రతినిధులు అభివృద్ధి చేస్తేనే ప్రజలు ఆదరిస్తారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. కోరుట్ల మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన బుధవారం ఎంపీటీసీలకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధి, నిజాయితీగా సేవలందిస్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. అంతకు ముందు ఎంపీపీ తోట నారాయణ మాట్లాడుతూ, మండల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీపీ తోట నారాయణ-లింబక్క దంపతులను శాలువా, గజమాలతో ఎమ్మెల్యే, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సత్కరించారు. అలాగే జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య-రాజేశ్, వైస్ ఎంపీపీ చీటి స్వరూప-వెంకట్రావు దంపతులను శాలువా, పూలమాల, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షురాలు గడిగొప్పుల మాధురి, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖయ్యూం, మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ కిషన్, ఎంపీవో నీరజ, ఏవో నాగమణి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కాశిరెడ్డి మోహన్ రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఆత్మీయ సత్కారం

ఇబ్రహీంపట్నం, జూలై 3: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్‌ను జిల్లా రైతు సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లతో కలిసి పూలమాల, శాలువాతో సత్కరించారు. రైతుల సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల రమేశ్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం కో-ఆప్షన్ సభ్యుడు ఏలేటి చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ దారిశెట్టి రాజేశ్, రైతు నాయకులు నేమూరి సత్యనారాయణ, రెబ్బటి రాజేందర్, తీగల విక్రమ్‌రెడ్డి, పిట్టల వంశీ, తీగల శ్రీనివాస్‌రెడ్డి, చిన్నరాజు, శేఖర్, నల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన ఆనంద్‌కుమార్

మేడిపల్లి, జూలై 3: పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌ను జీర్ణ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్, టీఏవైఎస్ మండలాధ్యక్షుడు దీపక్, రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. అంబేద్కర్ చిత్రపటం బహూకరించారు.

కరెంట్ సాకు..'హరిత' చెట్లకు కాటు

వేంపేటలో ప్రధాన రహదారి పక్కన నరికివేసిన చెట్లు

మెట్‌పల్లి రూరల్, జూలై 3: కరెంట్ తీగలకు తగులుతున్నాయనే సాకుతో 'హరిత' వృక్షాలు గొడ్డలి కాటుకు బలవుతున్నాయి. మెట్‌పల్లి మండలం వేంపేటలో హరితహారంలో భాగంగా ప్రధాన రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. పచ్చదనంతో రోడ్డుగుండా వెళ్లేవారికి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. అయితే చెట్ల కొమ్మలు కరెంట్ తీగలకు తగులుతుండడంతో విద్యుత్ అంతరాయం కలుగుతున్నది. దీంతో రెండు రోజుల క్రితం 150 మంది రైతులు సమావేశమై చెట్లను తొలగించాలని నిర్ణయించారు. మంగళవారం మూకుమ్మడిగా వెళ్లి పెద్దమ్మ గుడి నుంచి మెట్‌పల్లి వైపు వెళ్లే రహదారికి కుడివైపున ఉన్న సుమారు 150 నుంచి 200 వరకు పెద్దచెట్లతో పాటు చిన్నగా ఉన్న వాటిని కూడా నరికారు. అధికారులు అటువైపు కన్నెత్తిచూడలేదు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఇన్‌చార్జి రూరల్ ఏఈ నవీన్‌ను వివరణ అడుగగా, చెట్ల నరికివేతతో తమకు సంబంధం లేదని తెలిపారు. అలాగే, మెట్‌పల్లి ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ స్పందిస్తూ విద్యుత్‌కు అంతరాయం కలిగితే సంబంధిత శాఖ అనుమతితో కేవలం కొమ్మలను మాత్రమే తొలగించాలని, చెట్లను నరకడం నేరంగా పరిగణిస్తామన్నారు. బాధ్యులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

విద్యార్థులకు అవగాహన

జగిత్యాల రూరల్, జూలై 3: జగిత్యాల లోని శ్రీవైష్ణవి వొకేషనల్ కళాశాలలో జిల్లా మహిళా సాధికారత బృందం బుధవారం మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ చేపట్టే కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డబ్బు లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీకన్య, మహిళా సాధికారత బృందం సభ్యులు అశ్విని, గౌతమి, స్వప్న, హేమశ్రీ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు అభినందన

సారంగాపూర్/రాయికల్/కథలాపూర్, జూలై 3: బీర్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గుండ నందిని, వేదాశ్రీ, రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు చందనగిరి స్ఫూర్తి, రాగవెల్లి సాయి రిషిత్, భూపతిపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఏళ్ల నవ్య, కథలాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థి బద్దం పల్లవి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించారు. కాగా, విద్యార్థులను బుధవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగి